అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..




**క్రిస్మస్‌తో శాశ్వత శాంతి సందేశం: ప్రధాని మోడీ**

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక - 249 శుక్రవారం 26 డిసెంబర్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## కాంగ్రెస్ ప్రభుత్వాలన్నీ ఒక్క కుటుంబాన్ని మాత్రమే కీర్తించాయి

**ఒక్క కుటుంబానికే ఘనతలన్నీ ఆపాదించాయి**

**ప్రధాని మోదీ విమర్శలు**




2లో.



## దేశ ప్రగతికి గట్టి పునాది వేసిన వ్యక్తి వాజ్‌పేయి

**అమరావతిలో వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరించిన చంద్రబాబునాయుడు**



**దేశ ప్రగతికి గట్టి పునాది వేసిన వ్యక్తి వాజ్‌పేయి**

**వాజ్‌పేయ్ చొరవతోనే జాతీయ రహదారులకు మహర్దశ**

**రోడ్లు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, మౌలిక వసతులు కల్పన**


**వాజ్‌పేయ్ అంటే ఒక చరిత్ర...యుగపురుషుడు**

**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

అమరావతి,**డిసెంబర్25(జర్నలిస్ట్ వార్త):** దేశ ప్రగతికి గట్టి పునాది వేసిన వ్యక్తి దివంగత ప్రధాని వాజ్‌పేయి అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మనం జాతీయ రహదారులపై తిరుగుతున్నామంటే ఆద్యుడు వాజ్‌పేయి అని కొనియాడారు. పీపీపీ విధానంలో దేశం అభివృద్ధి చెందుతుందని ఆలోచించి.. ఆచరణలో పెట్టిన వ్యక్తి వాజ్‌పేయి అని సీఎం వెల్లడించారు. రోడ్లు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, మౌలిక వసతులు కల్పన వంటివి ఏర్పాటు చేసి సంపదను సృష్టించిన వ్యక్తి వాజ్‌పేయి అని తెలిపారు. ఈరోజు ఒక చరిత్ర.. ఒక యుగ పురుషుడు పుట్టిన రోజు అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మిగతా 2లో...

## కర్ణాటకలో పెను విషాదం

**: లారీ-బస్సు ఢీ.. మంటల్లో చిక్కుకుని 13 మంది సజీవ దహనం!**



2లో.

## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం..

**బస్సు టైరు పేలి తొమ్మిది మంది మృతి!**

**చెన్నై-తిరుచ్చి జాతీయ రహదారిపై ఘటన**




## ఒడిషాలో భారీ ఎన్‌కౌంటర్

**మావోయిస్ట్ కీలక నేత గణేశ్ హతం**

**మొత్తం నలుగురు మృతి చెందినట్లు వెల్లడి**



భువనేశ్వర్,**డిసెంబర్25(జర్నలిస్ట్ వార్త):** ఒడిశాలోని కందమాల్ జిల్లా గుమ్మా అటవీ ప్రాంతంలో మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతిచెందారు. వీరిలో మావోయిస్టు కీలక నేత, కేంద్ర కమిటీ సభ్యుడు పాకా హనుమంతు అలియాస్ గణెశ్ ఉయికే ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. మిగతా 2లో...

## జగన్‌తో ఏం ఒప్పందం జరిగిందో కేసీఆర్ చెప్పాలి..

**కాళేశ్వరం స్కామ్ నుంచి దృష్టి మళ్లించేందుకే కృష్ణా జలాల గురించి :సంజయ్**

**ముడుపుల కోసం తెలంగాణను తాకట్టు పెట్టారని మండిపాటు**

**రేవంత్ భాష ఆయన్నే నష్టపరుస్తుందని వ్యాఖ్య**



హైదరాబాద్/**డిసెంబర్25(జర్నలిస్ట్ వార్త):** కృష్ణా నదీ జలాల అంశంపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న వ్యాఖ్యలను కేంద్రమంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ తీవ్రంగా ఖండించారు. కాళేశ్వరం ప్రాజెక్టు స్కాం నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే కేసీఆర్ ఇప్పుడు కృష్ణా జలాల విషయాన్ని తెరపైకిమిగతా 2లో...

## రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎవరి తోలు తీస్తారు?: హరీశ్ రావు

**అనాథ విద్యార్థులకు సమయానికి భోజనం అందించలేక పోతున్నారన్న హరీశ్ రావు**

**ప్రభుత్వంపై ప్రజల్లో ఆగ్రహం పెరుగుతోందని వ్యాఖ్య**

**విద్యార్థుల పెండింగ్ బిల్లులు క్లియర్ చేయకపోతే ఉద్యమాలు తప్పవని హెచ్చరిక**



హైదరాబాద్/**డిసెంబర్25(జర్నలిస్ట్ వార్త):** సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అనాథ విద్యార్థులకు సమయానికి భోజనం అందించలేని దయనీయ స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఆయన విమర్శించారు. మిగతా 2లో...

## కంబోడియా సైబర్ ముఠా గుట్టు రట్టు చేసిన ఏపీ సీఐడీ




2లో.

**పశ్చిమ బెంగాల్ లో అంతర్జాతీయ నేరస్తుడి అరెస్ట్**

**విశాఖ, బెంగాల్, ఒడిశా కేంద్రంగా సిమ్ బాక్స్ కేంద్రాలు**

**1400 సిమ్ కార్డుల స్వాధీనం**

## తెలుగు రాష్ట్రాల్లో క్రిస్మస్ శోభ



### చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు

**మెదక్ చర్చికి వేలాదిగా భక్తుల రాక**

**హైదరాబాద్ చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు**

**విజయవాడలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న భక్తులు**

**పులివెందుల చర్చిలో ప్రార్థనలో పాల్గొన్న జగన్, కుటుంబ సభ్యులు**

హైదరాబాద్/విజయవాడ,**డిసెంబర్25(జర్నలిస్ట్ వార్త):** క్రిస్మస్ వేడుకలను తెలుగు రాష్ట్రాల్లోని క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఎప్పటిలాగానే ఈ ఏడాది కూడా క్రిస్మస్ వేడుకలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. పలు చర్చిల్లో క్రిస్మస్ ఉత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణంలో మొదలయ్యాయి. ఏసు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని చర్చి పరిసర ప్రాంతమంతా పండుగ వాతావరణంతో కళకళలాడింది. క్రిస్మస్ వేడుకల ప్రారంభ సూచకంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బుధవారం అర్ధరాత్రి నుంచే ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చి చుట్టూ శిలువ ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. శిలువను ముందు ఉంచి క్రైస్తవులు ప్రార్థనా గీతాలు ఆలపిస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ ఊరేగింపు సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లోని చర్చి ప్రాంగణాలు ఆధ్యాత్మిక సందేశాలతో మార్మోగాయి. మిగతా 3లో...

## ముగిసిన పోలీసు కస్టడీ

**ఇతర నిందితులతో కలిపి ప్రభాకర్‌రావును విచారించిన సిట్ అధికారులు**

**పెన్‌డ్రైవ్ నుంచే ఆధారాలు సేకరించిన సిట్**

**ఫోన్ ట్యాపింగ్ వెనుక బీఆర్ఎస్ రాజకీయ ప్రముఖుల పాత్రను గుర్తించిన అధికారులు**



హైదరాబాద్/**డిసెంబర్25(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం గురువారం కీలక దశకు చేరుకున్నది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసులో ప్రధాన నిందితుడైన ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావును 14 రోజుల పాటు విచారించిన సిట్ అధికారులు అనేక కీలక ఆధారాలను సేకరించారు. గురువారం చివరి రోజు కాగా మిగతా 2లో...

# దేశ ప్రగతికి గట్టి పునాది వేసిన వ్యక్తి వాజ్‌పేయి

(మొదటి పేజి తరువాయి)

గురువారం నాడు అటల్ – మోడీ సుపరిపాలన యాత్ర ముగింపు సభలో సీఎం మాట్లాడుతూ.. శత జయంతి ఉత్సవాలను జరుపుకుంటున్నరోజును.. ప్రజా రాజధాని, దేవతల రాజధాని అమరావతిలో జరుపుకోవడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. దేవతల రాజధాని ఏ విధంగా ఉందో ఊహించుకుంటున్నారన్నారు. అమరావతిని ప్రపంచం మొత్తం గుర్తు పెట్టుకునేలా చేయడమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ ప్రాంత రైతులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని.. ప్రపంచంలో ఎక్కడా జరగని విధంగా 33వేల ఎకరాల భూమిని 29వేల మంది రైతులు ఒక్క రూపాయి తీసుకోకుండా ఇచ్చారని తెలిపారు. అటువంటి స్ఫూర్తిని ఇచ్చిన రైతులకు శిరస్సు వంచి నమస్కారాలు తెలియచేస్తున్నట్లు చెప్పారు. అమరావతిలో ఒక చరిత్రను సృష్టించే విధంగా వాజ్‌పేయి విగ్రహం ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఈనెల 11 నుంచి అటల్ మోదీ సురిపాల యాత్రను ప్రారంభించారని తెలిపారు. అమరావతిలో 14 అడుగుల వాజ్‌పేయ్ విగ్రహాన్ని ఆవిష్కరించామని సీఎం తెలిపారు. శాశ్వతంగా ప్రజలకు గుర్తుండిపోయేలా ఈ స్మృతి వనాన్ని ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. దేశానికి సుపరిపాల యాత్రను పరిచయం చేసిన వ్యక్తి వాజ్‌పేయి అని.. అందుకే మోదీ డిసెంబర్ 25న గుడ్ గవర్నెన్స్ డేగా ప్రకటించారన్నారు. ఆరోజు వాజ్‌పేయి, నేడు మోదీ విలక్షణమైన వ్యక్తిత్వం, చరిత్రను తిరగరాసే నాయకత్వం వారిలో ఉందని చెప్పుకొచ్చారు. తనకు ఎప్పుడూ స్ఫూర్తిని ఇచ్చే నేత ఎన్టీఆర్ అని అన్నారు. దేశంలో యాంటీ కాంగ్రెస్ కోసం పని చేసిన నేతలు వాజ్‌పేయి, ఆ తర్వాత ఎన్టీఆర్ మాత్రమే అని తెలిపారు. ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని నాడు కుట్రతో కూలిస్తే.. అండగా నిలబడిన వ్యక్తులు వాజ్‌పేయి,

అద్వానీ మాత్రమే అని గుర్తుచేశారు. నేషనల్ ఫ్రంట్ పెట్టి చైర్మన్‌గా వాజ్‌పేయికు సహకరించిన వ్యక్తి ఎన్టీఆర్ అని గుర్తుచేశారు. డిసెంబర్ 25న గ్వాలియర్‌లో సామాన్య కుటుంబంలో వాజ్‌పేయి పుట్టారని.. జనసంఘ్ బీజేపీ నుంచి 10 సార్లు ఎంపీ, రెండుసార్లు రాజ్యసభకు ఎంపిక అయ్యారని తెలిపారు. మంచి వక్తతో పాటు, అద్భుతమైన కవి, మానవతావాది వాజ్‌పేయి అని అన్నారు. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడు తాను చాలా సన్నిహితంగా ఉన్నానని.. అటల్ పని చేసే ఆలోచనలు బాగా తెలిసిన వ్యక్తిని తానే అని తెలిపారు. విమానాల గురించి అడిగితే వెంటనే అనుమతులు ఇచ్చారని.. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు హైదరాబాద్‌లో వచ్చిందంటే అటల్ జీ కారణమన్నారు. దేశంలో లక్షా 46వేల కిలోమీటర్ల జాతీయ రహదారుల నిర్మాణం ప్రపంచంలో ఎక్కడా లేదన్నారు. ఆరోజు అణు పరీక్షలు చేస్తే డబ్బులు ఇవ్వమని అమెరికా ఆంక్షలు పెడితే.. తనకు దేశం ముఖ్యమని అణుపరీక్షలు చేసిన వ్యక్తి వాజ్‌పేయి అని వెల్లడించారు. నాడు వాజ్‌పేయి కార్గిల్ యుద్ధం.. నేడు మోదీ ఆపరేషన్ సింధూర్ చరిత్రలో మిగిలి పోతాయన్నారు. దేశం జోలికి వస్తే ఖబడ్దార్ అని నిరూపించిన నాయకులు వాజ్‌పేయి, నరేంద్ర మోదీ అని పేర్కొన్నారు. కొంతమంది నాయకులు శాశ్వతంగా స్ఫూర్తిని ఇస్తారని.... దేశం కోసం బతుకుతారని, దేశం కోసం ఆలోచిస్తారన్నారు. మరికొంత మంది నాయకులు మాత్రం స్వార్థం కోసమే ఆలోచిస్తారని.... స్వార్థం కోసమే పని చేస్తారని విమర్శించారు. ఈ భారతదేశం ఉన్నంత కాలం భారతీయుల గుండెల్లో ఉండే వ్యక్తి






వాజ్‌పేయి అని స్పష్టం చేశారు. అందుకే అమరావతిలో విగ్రహం, స్మృతి వనం పెట్టుకున్నామని వివరించారు. ఆయన చూపిన మార్గంలో పయనిస్తూ అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో ఎన్టీఆర్, వాజ్‌పేయి చేసిన సేవలు గుర్తుండిపోయేలా ఎన్డీఏ ప్రభుత్వం కార్యక్రమాలు చేస్తుందని వెల్లడించారు. ప్రపంచంలో భారత్ దేశం 11వ స్థానంలో ఉంటే... మోదీ సారథ్యంలో నాలుగో స్థానంలోకి తెచ్చారన్నారు. 2047 నాటికి భారతదేశం ప్రపంచంలో నెంబర్ వన్ దేశంగా తయారు అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఆ సత్తా, ఆ శక్తి నరేంద్ర మోదీకి ఉందన్నారు. ఆరోజు వాజ్‌పేయి, ఎన్టీఆర్... దేశం కోసం ఆలోచించారని, తెలుగు జాతీ కోసం ఆలోచన చేశారని.. నేడు మోదీ, తాను కలిసి దేశాన్ని, రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలిపే బాధ్యత తీసుకుంటున్నామని తెలిపారు. అమరావతిలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని.. ఇంకా గేర్ పెంచుతామన్నారు. ఐటీకి సంబంధించి సైబరాబాద్‌లో హైటెక్ సిటీని ఓపెన్ చేసిన వ్యక్తి వాజ్‌పేయి అని తెలిపారు. నేడు అమరావతిలో క్వాంటమ్ బిల్డింగ్‌ను త్వరలోనే ఓపెన్ చేసుకోబోతున్నామని చెప్పారు. అమరావతి, పోలవరం, విశాఖ స్టీల్ ప్లాంట్, అభివృద్ధికి మోదీ పూర్తిగా సహకారం అందిస్తున్నారని చెప్పారు. మొన్నటి వరకు వెంటిలేటర్‌పై ఉన్న ఏపీ.. ఇప్పుడు తిరిగి కోలుకుని, నిలబడే పరిస్థితికి వచ్చామన్నారు. వాజ్‌పేయి చేసిన అభివృద్ధి, చూపిన దారి, స్ఫూర్తి, పీపీపీల ద్వారా సంపదను సృష్టించారని.. ఇప్పుడు ఏమీ తెలియని నాయకులు పీపీపీ గురించి అబద్ధాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మెరుగైన సేవలు అందించాలన్నా.. సంపద సృష్టించాలన్నా.. ఉద్యోగాలు కల్పించాలన్నా.. పీపీపీ మోడల్ కరెక్ట్ అని అందరం చూశామన్నారు. కొంతమంది అబద్ధాలు ప్రచారం చేయడమే కాకుండా.. అభివృద్ధి పనుల్లో భాగస్వామ్యం అయితే జైలులో పెడతామనే నాయకులు తయారయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంపద, ఆనందం, ఆరోగ్యం.. ఈ మూడు ప్రతిఒక్కరికీ అందించే దిశగా ముందుకు పోతున్నామని స్పష్టం చేశారు. ఆనాడు వాజ్‌పేయి, ఎన్టీఆర్ స్ఫూర్తి.. ఇప్పుడు తమకు పూర్తిగా సహకారం అందించే వ్యక్తి నరేంద్రమోదీ అని చెప్పుకొచ్చారు. ఈ స్ఫూర్తిని ఇంటింటికీ తీసుకు వెళ్లే బాధ్యత తీసుకోవాలని కూటమి నేతలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు.

## జగన్‌తో ఏం ఒప్పందం జరిగిందో కేసీఆర్ చెప్పాలి..

(మొదటి పేజి తరువాయి)

తీసుకొస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ అంశంపై మాట్లాడే నైతిక హక్కు కేసీఆర్‌కు లేదని స్పష్టంగా చెప్పారు. కృష్ణా జలాల పంపకాల్లో తెలంగాణకు జరిగిన నష్టానికి పూర్తిగా కేసీఆర్‌నే బాధ్యుడని వ్యాఖ్యానించారు.కృష్ణా నదీ జలాల పంపకాల్లో తెలంగాణకు రావాల్సిన వాటాను కేసీఆర్ తాకట్టు పెట్టారని బండి సంజయ్ ఆరోపించారు. "కృష్ణా జలాల్లో తెలంగాణకు కేవలం 299 టీఎంసీలకే ఒప్పందం చేసుకున్నారు. 575 టీఎంసీల కోసం పోరాడాల్సిన సందర్భంలో కేసీఆర్ మౌనంగా ఉన్నారు. ముడుపుల కోసమే తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెట్టారు" అని విమర్శించారు. ఈ విషయాలను ఆధారాలతో సహా బయట పెట్టింది తానేనని చెప్పారు. ఏపీ మాజీ సీఎం జగన్‌తో ఏం ఒప్పందం జరిగిందో ప్రజలకు కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. అప్పట్లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న సమయంలో తానే అపెక్స్ కౌన్సిల్ సమావేశం జరిపించానని బండి సంజయ్ గుర్తు చేశారు. కృష్ణా జలాల అంశంలో కేసీఆర్ పాత్ర పూర్తిగా ద్రోహపూరితమని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో వెలుగులోకి వస్తున్న అక్రమాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే కేసీఆర్ కృష్ణా జలాల అంశాన్ని లేవనెత్తుతున్నారని ఆరోపించారు. కాళేశ్వరం స్కాం నుంచి తప్పించుకునేందుకే కొత్త ఇష్యూ తీసుకొచ్చారని దుయ్యబట్టారు.కేసీఆర్ కుటుంబం మొత్తం తెలంగాణకు భారంగా మారిందని బండి సంజయ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "కేసీఆర్ కుమారుడు కేటీఆర్ అహంకారంతో మాట్లాడుతున్నారు. కేసీఆర్ కుటుంబమే తెలంగాణకు పెద్ద శని. డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం" అని స్పష్టం చేశారు.ఇదే సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యల్ని కూడా బండి సంజయ్ తప్పుబట్టారు. "ఎవరి మీద విమర్శలు చేసినా మాటల తీరులో సంయమనం ఉండాలి. రేవంత్‌రెడ్డి మాట్లాడిన భాష సరైనది కాదు. ఇలాంటి మాటలు చివరకు ఆయన్నే నష్టపరుస్తాయి" అని సూచించారు. హిందూ ధర్మం ప్రతి వ్యక్తి సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటుందని తెలిపారు. గతంలో కేసీఆర్ అనుచితంగా మాట్లాడినప్పుడు తాము ఖండించామని, ఇప్పుడు సీఎం రేవంత్ కూడా తన మాటలపై పునరాలోచన చేసుకోవాలని సూచించారు.

## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం..

### బస్సు టైరు పేలి తొమ్మిది మంది మృతి!

చెన్నై–తిరుచ్చి జాతీయ రహదారిపై బుధవారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. తిరుచ్చి నుంచి చెన్నై వెళ్తున్న తమిళనాడు స్టేట్ ఎక్స్‌ప్రెస్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (%ూజుుజ%) బస్సు టైరు పేలడంతో జరిగిన ఈ ప్రమాదంలో 9 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో నలుగురి పరిస్థితి అత్యంత విషమంగా ఉంది.పోలీసుల కథనం ప్రకారం.. కడలూరు జిల్లా ఎళుత్తూరు సమీపంలో బస్సు ప్రయాణిస్తుండగా ఒక్కసారిగా ముందు టైరు పేలిపోయింది. దీంతో డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో బస్సు ఒక్కసారిగా సెంట్రల్ డివైడర్‌ను ఢీకొట్టి, అవతలి వైపు రోడ్డుపైకి దూసుకెళ్లింది. అదే సమయంలో ఎదురుగా వస్తున్న రెండు కార్లను బలంగా ఢీకొట్టింది.ఈ ప్రమాద తీవ్రతకు రెండు కార్లు ఆనవాలు లేకుండా నుజ్జునుజ్జయ్యాయి. కార్లలో ప్రయాణిస్తున్న ఏడుగురు అక్కడికక్కడే మృతి చెందగా, చికిత్స పొందుతూ మరో ఇద్దరు ప్రాణాలు విడిచారు. మృతుల్లో కరూరుకు చెందిన ప్రముఖ బంగారు వ్యాపారి రాజరత్నం (69), ఆయన భార్య రాజేశ్వరి (57), డ్రైవర్ జయకుమార్ ఉన్నారు.మరో కారులో ప్రయాణిస్తున్న పుదుక్కోట్టై వాసులు ముబారక్, తాజ్ బిర్కా, సిరాజుద్దీన్ కూడా ఈ ప్రమాదంలో మరణించారు. సిరాజుద్దీన్ తన బంధువును కెనడా పంపేందుకు చెన్నై ఎయిర్‌పోర్టుకు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. ప్రమాద సమాచారం అందిన వెంటనే పోలీసులు, స్థానికులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. వాహనాల శిథిలాల మధ్య చిక్కుకున్న మృతదేహాలను వెలికితీయడం అధికారులకు కష్టతరంగా మారింది. ఈ ప్రమాదం కారణంగా జాతీయ రహదారిపై కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయి, గంటల తరబడి ట్రాఫిక్ స్తంభించింది.తమిళనాడులో ఇటీవల హైవేలపై జరుగుతున్న వరుస ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. వాహనాల ఫిట్‌నెస్, క్రమం తప్పకుండా నిర్వహణ పనులను పర్యవేక్షించకపోవడమే ఇలాంటి టైరు పేలుడు ఘటనలకు కారణమని ప్రాథమికంగా భావిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కర్ణాటకలో పెను విషాదం

### : లారీ-బస్సు ఢీ.. మంటల్లో చిక్కుకుని 13 మంది సజీవ దహనం!

కర్ణాటకలో ఈ తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ప్రయాణికులతో వెళ్తున్న ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును లారీ ఢీకొట్టడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో బస్సు పూర్తిగా కాలిబూడిదవగా.. ప్రాథమిక సమాచారం ప్రకారం 13 మంది ప్రయాణికులు మంటల్లో చిక్కుకుని సజీవ దహనమైనట్లు తెలుస్తోంది.బెంగళూరు నుంచి గోకర్ణకు సుమారు 30 మంది ప్రయాణికులతో బయలుదేరిన ఈ బస్సు.. హెబ్బులి హైవేపై హిరియూర్ సమీపంలోని గోర్లట్టు వద్దకు చేరుకోగానే ఎదురుగా వచ్చిన లారీ బలంగా ఢీకొట్టింది. తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో, ప్రయాణికులంతా గాఢ నిద్రలో ఉన్న సమయంలో ఈ ప్రమాదం జరగడంతో తప్పించుకునే అవకాశం లేకుండా పోయింది.లారీ ఢీకొన్న వెంటనే బస్సులో మంటలు చెలరేగి నిమిషాల వ్యవధిలోనే వాహనం మొత్తం వ్యాపించాయి. మంటల ధాటికి బస్సు పూర్తిగా కాలిబూడిదైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని మంటలను అదుపు చేశారు.ప్రమాద సమయంలో బస్సులో సుమారు 30 మంది ఉన్నట్లు అధికారులు గుర్తించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం అక్కడ సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. మృతదేహాలు పూర్తిగా గుర్తుపట్టలేనంతగా కాలిపోవడంతో మృతుల గుర్తింపు పోలీసులకు సవాలుగా మారింది. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కాంగ్రెస్ ప్రభుత్వాలన్నీ ఒక్క కుటుంబాన్ని మాత్రమే కీర్తించాయి

### ఒక్క కుటుంబానికే ఘనతలన్నీ ఆపాదించాయి: ప్రధాని మోదీ విమర్శలు

లక్నో, డిసెంబరు 25: స్వాతంత్ర్యం వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వాలన్నీ ఒక్క(నెహ్రూ) కుటుంబాన్ని మాత్రమే కీర్తిస్తూ మిగతా జాతీయ నాయకులను విస్మరించాయని ప్రధాని మోదీ విమర్శించారు. ఘనతలన్నీ ఒక్క కుటుంబానికే ఆపాదించారనే విషయం ఎవరూ మరచిపోవద్దని ఆయన నెహ్రూ కుటుంబాన్ని ఉద్దేశించి విమర్శలు గుప్పించారు. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలోని రాష్ట్ర ప్రేరణా స్థల్‌లో మాజీ ప్రధాని వాజ్‌పేయి 101వ జయంతి సందర్భంగా 65 అడుగుల కాంస్య విగ్రహాన్ని మోదీ ఆవిష్కరించారు. ఇదే చోట శ్యామా ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ విగ్రహాలను కూడా ప్రధాని ఆవిష్కరించారు. 98 వేల అడుగుల విస్తీర్ణంలో కమలం ఆకారంలో నిర్మించిన మ్యూజియాన్ని కూడా ప్రారంభించారు. వాజ్‌పేయి ప్రాతినిధ్యం వహించిన ఉత్తరప్రదేశ్ ప్రస్తుతం రక్షణ ఉత్పత్తుల తయారీలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచబోతుందన్నారు. గత ఎన్డీయే ప్రభుత్వాల సుపరిపాలనను మరింత ముందుకు తీసుకెళు న్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, గవర్నర్ ఆనందిబెన్ పటేల్, సీఎం యోగి ఆదిత్యనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎవరి తోలు తీస్తారు?: హరీశ్ రావు

(మొదటి పేజి తరువాయి)

క్రిస్మస్ పండుగ సందర్భంగా సిద్ధిపేటలో అనాథ విద్యార్థులను కలిసిన హరీశ్ రావు, వారి సమస్యలు తెలుసుకున్నారు.గురుకులాలు, కస్తూర్బా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సంబంధించిన మెస్ బిల్లులు, కాస్మటిక్ చార్జీలు ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉన్నాయని హరీశ్ గుర్తు చేశారు. ప్రభుత్వం కమీషన్లకే ప్రాధాన్యం ఇస్తోందని, కమీషన్ లేని పనులను కావాలని ఆలస్యం చేస్తున్నట్లు ఆరోపించారు. "విద్యార్థులు కమీషన్లు ఇవ్వలేరు కాబట్టే వారి బిల్లులు చెల్లించడం లేదేమో" అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. విద్యార్థుల బిల్లుల విషయంలో గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి గొప్పలు చెప్పారని, కానీ ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదని మండిపడ్డారు. "మాటలు మాత్రం ఆకాశాన్ని తాకుతాయి... చేతలు మాత్రం గడప కూడా దాటవు" అంటూ సీఎం పనితీరును ఎద్దేవా చేశారు. "నువ్వే ముఖ్యమంత్రివి, నువ్వే విద్యాశాఖ మంత్రివి%ౌ% అయినా విద్యార్థుల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయంటే ఇంకెవరిని అడగాలి?" అని హరీశ్ ప్రశ్నించారు. బిల్లులు చెల్లించకపోతే తోలు తీస్తానని గతంలో సీఎం చేసిన వ్యాఖ్యలను గుర్తు చేస్తూ, ఇప్పుడు ఆ తోలు ఎవరి మీద తీస్తారని నిలదీశారు. ప్రభుత్వం తీరుపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం పెరుగుతోందని హెచ్చరించారు. కేసీఆర్ ప్రెస్‌మీట్ తర్వాత కాంగ్రెస్ నాయకుల్లో భయం మొదలైందని, అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేని పరిస్థితిలో ఉన్నారని విమర్శించారు. విద్యార్థుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని... లేకపోతే ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. విద్య, సంక్షేమ రంగాలను నిర్లక్ష్యం చేస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని స్పష్టం చేశారు.

## క్రిస్మస్‌తో శాశ్వత శాంతి సందేశం: ప్రధాని మోడీ




న్యూఢిల్లీ:**డిసెంబర్25(జర్నలిస్ట్ వార్త):** ప్రధాని నరేంద్ర మోడీ గురువారం ఢిల్లీ కాథేడ్రల్ రిడెంప్షన్ చర్చిలో ఉదయం వేళ క్రిస్మస్ ప్రార్థనా సేవా కార్యక్రమానికి హాజరయ్యారు.ఇక్కడికి భారీగా తరలివచ్చిన క్రిస్టియన్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ చర్చిలో కనులపండువగా ఢిల్లీ బిషప్ రెవరెండఖ డాక్టర పాల్ స్వరూప్ ఆధ్వర్యంలో ప్రార్థనలు, గీతాలాపనలు, ఆచారం ప్రకారం ఏసుక్రీస్తు సంస్మరణ జరిగింది. ప్రధాని మోడీ కోసం ప్రత్యేక ఆధ్యాత్మిక సందేశం కూడా వెలువరించారు. ఈ కార్యక్రమం తనకు అమితానందం కల్గించిందని ప్రధాని మోడీ ఆ తరువాత సామాజిక మాధ్యమంలో తెలిపారు. %ూశ్రీంశీ =ఘుఽ% – భారీగా ఐఎఎస్‌ల బదిలీ %ూఽజవశీఱంవఎవత్% క్రిస్మస్ శాంతి భావనా స్ఫూర్తితో సమాజంలో సహృదయత, సామరస్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రేమ శాంతి, సహనం అనే కాలాతీత సందేశం ఎలుగెత్తి చాటారని కొనియాడారు. అంతకు ముందు ప్రధాని మోడీ దేశ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు, ఢిల్లీలోని క్రిస్టియన్ వర్గాల ప్రతి కార్యక్రమానికి ప్రధాని మోడీ ప్రతి ఏటా హాజరవుతున్నారు. క్రిస్మస్ పర్వదిన నేపథ్యంలో ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ కూడా సందేశంలో సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. సంతోషకర క్రిస్మస్ పరస్పర విశ్వాసం, ఆదరణ, ఆత్మీయతలకు ప్రాతిపదిక కావాలని ఆకాంక్షించారు.

## కంబోడియా సైబర్ ముఠా గుట్టురట్టు చేసిన ఏపీ సీఐడీ

కంబోడియా దేశం నుంచి సైబర్ నేరాలకు పాల్పడుతున్న అంతర్జాతీయ ముఠా నెట్ వర్క్ ను ఏపీ సీఐడీ పోలీసులు ఛేదించారు. ఏపీలోని విశాఖపట్నంతో పాటు బెంగాల్, ఒడిశా కేంద్రంగా నేరాలకు పాల్పడుతున్న ఈ ముఠాకు చెందిన నేరస్తుడిని పశ్చిమ బెంగాల్ లో అరెస్టు చేశారు.డైరెక్టరేట్ ఆఫ్ టెలి కమ్యూనికేషన్ సహకారంతో ఈ ఆపరేషన్ నిర్వహించినట్లు సీఐడీ అధికారులు వెల్లడించారు. నిందితుడి దగ్గరి నుంచి 1400 సిమ్ కార్డులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. విశాఖపట్నం, బెంగాల్, ఒడిశాలలో సిమ్ బాక్స్ కేంద్రాలను ఏర్పాటు చేసుకుని సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు.

## ముగిసిన పోలీసు కస్టడీ

(మొదటి పేజి తరువాయి)

ఈ కేసులో ఇప్పటికే అరెస్టు అయిన బెయిల్‌పై ఉన్న ఎస్ఐబీ డీఎస్పీ ప్రవీణ్‌రావు, నగర్ టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు, అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతయ్య, ఒక మీడియా ఛానల్ యజమాని శ్రవణ్‌కుమార్‌లను కలిపి జూబ్లీహిల్స్‌లోని సిట్ కార్యాలయంలో అధికారులు 10 గంటలకుపైగా విచారించారు. అంతకు ముందు ఫోన్ ట్యాపింగ్ జరిపే విషయంపై ప్రభాకర్‌రావు తనకు ఇచ్చిన ఆదేశాల గురించి మరోసారి పై నలుగురు అధికారులను మరోసారి సిట్ అధికారులు విచారించారు. ఆ సమయంలో ప్రభాకర్‌రావును ఎదుటగానే ఉంచుకుని వారిపై ప్రశ్నల వర్షం కురిపించారు. మధ్యలో వారు చెబుతున్న అంశాలపై ప్రభాకర్‌రావును క్రాస్ ఇంటరాగేషన్ చేసి కొన్ని కీలక వివరాలను రాబట్టినట్టు తెలిసింది.ఆ సమయంలో సైతం ప్రభాకర్‌రావు కొన్ని ప్రశ్నలకు నో అంటూ సమాధానం ఇచ్చాడని తెలిసింది. కాగా, ఆయన నో అన్నప్పటికీ ఆయన కింద పనిచేసిన పై నలుగురు అధికారులు ఇచ్చిన సమాచారంలో ఉన్న నిజాలను దర్యాప్తు అధికారులు గట్టిగా విశ్వసిస్తూ దానికి సంబంధించిన ఆధారాలను సైతం సేకరించినట్టు తెలిసింది. మొత్తం మీద ఈ కీలక విచారణలో ఫోన్ ట్యాపింగ్ జరిగిన వ్యవహారం, జరిపించింది ఎవరు? వారి నేరాన్ని రుజువు చేసే ఆధారాలను సిట్ అధికారులు సమగ్రంగా సేకరించినట్టు తెలిసింది. శుక్రవారంతో ప్రభాకర్‌రావు కస్టడీకి సంబంధించి సుప్రీం కోర్టు ఇచ్చిన గడువు పూర్తికానుండటంతో ఆయనను విడుదల చేయడానికి అవసరమైన చర్యలను కూడా సిట్ అధికారులు తీసుకుంటున్నట్టు తెలిసింది. కాగా, ప్రభాకర్‌రావుకు సంబంధించిన పెన్‌డ్రైవ్ నుంచి ఫోన్ ట్యాపింగ్ చేశారనడానికి కీలకమైన ఆధారాలను అధికారులు విశ్లేషించి సేకరించారని సమాచారం. బీఆర్ఎస్‌కు చెందిన ప్రముఖ నేతల పాత్రను కూడా గుర్తించినట్టు తెలిసింది. ఈ విచారణలో సిట్ సభ్యులు అంబర్‌కిశోర్ ఝా, విజయ్ కుమార్, రితురాజ్, నారాయణరెడ్డి, శ్రీధర్, వెంకటగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఒడిషాలో భారీ ఎన్‌కౌంటర్

(మొదటి పేజి తరువాయి)

ఆయనపై రూ.1.10 కోట్ల రివార్డు కూడా ఉందని తెలిపారు.హనుమంతు స్వస్థలం తెలంగాణలోని నల్గొండ జిల్లా చండూరు మండలం పు÷–లలెంల గ్రామం అని అధికారులు తెలిపారు. మరోవైపు ఘటనాస్థలిలో ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఒడిశా, ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో మావోయిస్టుల కోసం గాలింపు కొనసాగుతోంది. పాక చంద్రయ్య, పాపమ్మ దంపతుల ఆరుగురు సంతానంలో గణెళిష్ మొదటివారు. ఆయన 1961లో జన్మించారు. హనుమంతుకు ముగ్గురు చె÷–లలెళ్లు, ఇద్దరు తమ్ముళ్లు ఉన్నారు. చండూరులో పదోతరగతి, ఇంటర్, డిగ్రీ నల్గొండలో చేస్తూ రాడికల్ యూనియన్‌లో పనిచేశారు. 45 ఏళ్ల క్రితం ఏచూరి శ్రీనివాస్ హత్యలో ఆయన కీలకపాత్ర పోషించారు. అనంతరం అజ్ఞాతంలోకి వెళ్లి నక్సలైట్ ఉద్యమంలో చేరారు. అప్పటినుంచి ఆయన ఇంటివైపు చూడలేదు. ఆయన అమ్మ, నాన్న చనిపోయినప్పుడు కూడా రాలేదు. మండల కమిటీ నుంచి జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి నేతగా ఎదిగి మూడు రాష్ట్రాలకు కేంద్ర కమిటీ సభ్యుడిగా పనిచేశారు. ఇటీవలి కాలంగా ఆరోగ్యం బాగాలేక ఇబ్బంది పడుతున్నారని సమాచారం. ÷ూక హనుమంతు చిన్నప్పటినుంచే కమ్యూనిస్టు భావజాలం కలిగి ఉన్నారని ఆయన సోదరుడు తెలిపారు. హనుమంతు తండ్రి సీపీఎం పార్టీలో పనిచేశారు. దీంతో చదువుకునే రోజుల్లోనే ఉద్యమం వైపు వెళ్లారు.

# మండలంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**భీమదేవరపల్లి/డిసెంబర్25 (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని పలు గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని ముత్తారం గ్రామంలో వైఇఎమ్ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో గ్రామ సర్పంచ్ ఊరడి భారతి జైపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ మాట్ల హరికుమార్, వార్డ్ మెంబర్లు మ్యాక నరేష్, కడారిప్రభాస్, రేనుకుంట్ల సందీప్ పాల్గొన్నారు. వారికి పాస్టర్లు ఎజ్రా, మాసిలామణి సాదర స్వాగతం పలికారు. సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు కలిసి దైవ సేవకులను సన్మానం చేయడం జరిగింది. నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయితీ పాలకవర్గాన్ని దైవ సేవకులు సన్మానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచ్ మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద పండుగ క్రిస్మస్ అని తెలియజేస్తూ అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం దైవ సేవకుల సమక్షంలో ప్రార్థనలు కేక్ కట్ చేసి సంతోషాన్ని పంచుకున్నారు. ప్రపంచ మానవాళికి దయ, ప్రేమను పంచిన యేసు క్రీస్తు పుట్టినరోజు 'క్రిస్మస్' వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. చర్చిలు కీర్తనలతో మార్మోగాయి. క్రీస్తు బోధనలు వినేందుకు క్రైస్తవ సోదర సోదరీమణులు, పలువురు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# మాజీ ప్రధాని వాజపేయి 101వ జయంతి వేడుకలు

## బిజెపి ఆధ్వర్యంలో జాతీయ సుపరిపాలన దినోత్సవం





**భీమదేవరపల్లి/డిసెంబర్25 (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తాలో గురువారం మాజీ ప్రధాని, భారతరత్న, రాజనీతిజ్ఞుడు అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతి వేడుకలు నిర్వహించారు. బిజెపి ఆధ్వర్యంలో వాజపేయి చిత్రపటానికి పూలమాల వేసి, కేకు కట్ చేసి స్మరించుకుంటు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ మాట్లాడుతూవాజ్‌పేయి ఆదర్శప్రాయమైన నాయకత్వం, పాలన, విలక్షణమైన విధానం, సమ్మిళితత్వంతో భావజాలాన్ని సమన్వయం చేయడం, ప్రజాస్వామ్య సంయమనంతో జాతీయతను సమన్వయం చేసినందుకు గుర్తింపుగా సుపరిపాలన దినోత్సవంగా జరుపుకున్నట్లు తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని ప్రభుత్వం, వికసిత్ భారత్ వైపు ఆయన దార్శనికతను ముందుకు తీసుకెళ్లడానికి కట్టుబడి ఉందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి గ్రామ సర్పంచ్ మాచర్ల కుమారస్వామి, బిజెపి సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, చిదురాల రమేష్, గండు సారయ్య, జిల్లా నాయకులు, దొంగల వేణు, రఘు నాయకుల ప్రదీప్ రెడ్డి, బొజ్జపురి పృథ్వీరాజ్, ములుగు సంపత్, కాలేరు వికాస్, బొల్లంపల్లి శ్యామ్, సింగం రాజేందర్, దొంగల రాణా ప్రతాప్, తాళ్లపల్లి కుమార్, మాడుగుల అజిత్, చొప్పరి నవీన్, మధుకర్ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎవరెస్టు శిఖరమంత మహెూన్నతం..

## తరతరాలకు ఆదర్శం అటల్ బిహారీ వాజపేయి జీవితం..


## బిజెపి జాతీయ నాయకులు పొంగులేటి.... -జేష్ట కార్యకర్తలకు ఘన సన్మానం





**ఖమ్మం/డిసెంబర్ 25(జర్నలిస్ట్ వార్త):** మాజీ ప్రధానమంత్రి, భారతరత్న, దివంగత నేత అటల్ బిహారీ వాజ్పాయ్ ఎవరెస్టు శిఖరమంత మహెూన్నత వ్యక్తి అని, ఆయన జీవితం తరతరాలకు ఆదర్శంగా నిలిచిందని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల ఇన్చార్జి పొంగులేటి సుధాకర్ రెడ్డి అన్నారు. అటల్ బిహారీ వాజ్పేయి శత జయంతి ఉత్సవాల నిర్వహణలో భాగంగా వాజ్పేయి శత జయంతి ఉత్సవాల ఖమ్మం జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు దుద్దుకూరి వెంకటేశ్వరరావు, మందడపు ప్రభాకర్ రెడ్డిల ఆధ్వర్యంలో స్థానిక ఐఎంఏ హాల్లో గురువారం బిజెపి జేష్ట కార్యకర్తలను ఘనంగా సత్కరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 107 మంది కార్యకర్తలను గుర్తించి వారిని ఆహ్వానించి కమిటీ మెమొంటోలు అందజేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు దుద్దుకూరి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో పొంగులేటి మాట్లాడుతూ భారతదేశ చరిత్రను తిరగ రాసిన మహా శక్తి అని కొనియాడారు. తన రాజకీయ జీవితంలో ప్రతిపక్షమైనప్పటికీ, పాలకపక్షమైనప్పటికీ దేశ ప్రయోజనాలే లక్ష్యంగా వాజ్పేయి రాజకీయ జీవితాన్ని ప్రజలకు అంకితం చేసిన రాజనీతిజ్ఞుడని ఆయన అన్నారు. దేశానికి రక్షకుడుగా నిలిచి అనేక సంస్కరణలతో పరిపాలన సాగించారన్నారు. వాజ్పేయిని ఆదర్శంగా తీసుకొని ప్రధాని నరేంద్ర మోడీ తన పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. కాంగ్రెస్ హయాంలో కుటుంబ పాలనతో ప్రజలు విసిగి పోయారని, కొన్ని రాష్ట్రాలలో అదే వరవడి సాగుతుందన్నారు. సుపరిపాలన ధ్యేయంగా, అచంచల విశ్వాసంతో ముందుకు సాగిపోతున్న ప్రధానమంత్రి మోడీని ప్రపంచ దేశాలు కొనియాడుతున్నాయన్నారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో ఫోర్ ట్వంటీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజా వంచనకు పాల్పడుతుందన్నారు. నేడు దేశంలో కమ్యూనిస్టు పార్టీలు కమర్షియల్ పార్టీలుగా మారాయని పొంగులేటి ఆరోపించారు. బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు, ప్రముఖ కవి, రచయిత, నంది అవార్డు గ్రహీత అయ్యగారు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వాజ్పేయి ఆజాతశత్రువుగా చరిత్రలో నిలిచారన్నారు. ఆయన జీవితం నైతిక విలువలకు నిలువెత్తు ప్రతిరూపమని అన్నారు. ఉత్సవ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి మందడపు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ శత జయంతి ఉత్సవాలను నేటి నుండి ఏడాది పాటు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వాజ్పేయి శతజయంతి ఉత్సవ కమిటీ సభ్యులు కోశాధికారి, ఉపాధ్యక్షులు వడ్లమూడి సురేష్, మల్లెంపాటి రమేష్, గుత్తా వెంకటేశ్వరరావు, సభ్యులు కట్ట వైదేహి, నాయుడు రాఘవరావు, సిద్ధారెడ్డి సుబ్బారెడ్డి, భూక్య బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు స్పాట్ డెడ్





**భీమదేవరపల్లి/డిసెంబర్25 (జర్నలిస్ట్ వార్త):** కారు బైక్ ఢీకొన్న ప్రమాదంలో భీమదేవరపల్లి మండలం కొప్పూర్ గ్రామానికి చెందిన కొమ్ములు అంజి (20) అనే యువకుడు అక్కడికక్కడే మృతిచెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం ఇందిరానగర్ సమీపంలో సిద్ధిపేట హైవేపై గురువారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు ఢీకొనడంతో బైకుపై వెళ్తున్న అంజి తలకు తీవ్ర గాయమైంది. రక్తం మడుగులో యువకుడు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యాడు. మృతుని తండ్రి కుమారస్వామి పిర్యాదు మేరకు ఎల్కతుర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# క్రీస్తు బోధనలు ప్రపంచానికి ఆదర్శనీయం

## - ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి




**రాయపర్తి/డిసెంబర్ 25(జర్నలిస్ట్ వార్త):** ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచానికి ఆదర్శనీయం అని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మన్నా చర్చి లో జరిగిన క్రిస్మస్ వేడుకలలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. అనంతరం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రేకుల షెడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వమానవాళికి ప్రేమ, కరుణ పంచిన మహనీయుడు ఏసుక్రీస్తు అని అన్నారు. ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, చర్చి ఫాస్టర్ నేల్సన్, వార్డు మెంబర్ గారే కల్యాణి విష్ణు,మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల మధుకర్ రెడ్డి, గజవెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్,ఐత కుమార్, సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, ఐత రవి,పిరని రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు ఘన సన్మానం చేసిన టీడీపీ అభిమాని కొమ్మినేని రామయ్య



**తల్లాడ/డిసెంబర్ 25(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ ఉపసర్పంచ్, వార్డు మెంబర్స్ కి టీడీపి వీరబిమని కొమ్మినేని రామయ్య వారి గృహానికి తమ ఆత్మీయ గ్రామ పంచాయితీ సర్పంచ్ పెరిక.నాగేశ్వర రావు (చిన్నబ్బాయి), ఉపసర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, వార్డు సభ్యులను, ముఖ్య నాయకులని సాదరంగా ఆహ్వానించి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం ముఖ్య అతిథులుగా మండల నాయకులు ధూపాటి భద్రరాజు, కూచిపూడి వెంకటేశ్వరరావు, సరికొండ శ్రీనివాసరాజు, కొమ్మినేని వెంకటేశ్వర్లు, కేతినేని చలపతిరావు,వారిని కుడా సన్మానించి అభినందించారు.తదనంతరంమిఠాయిలు పంచి తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు.ఈ సందర్భంగా సర్పంచ్ పెరిక. నాగేశ్వర రావు మాట్లాడుతూ తల్లాడ లో బి ఆర్ యస్ పార్టీ కి తెలుగదేశం పార్టీ మద్దతు తెలపడం వాళ్ళ ఈరోజు నాకు ఇంత మెజారిటీ నా విజయం చేకూరింది అని నా విజయానికి సహకరించిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు(చిన్నబ్బాయి), ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి,టీడీపి మండల నాయకులు ధూపాటి భద్రరాజు, సరికొండ శ్రీనివాసరాజు, కూచిపూడి వెంకటేశ్వరరావు, అన్నారుగూడెం ఉపసర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వరరావు, అంజనాపురం ఉపసర్పంచ్ కేతినేని చలపతిరావు, వార్డు మెంబర్లు పెరిక.శ్రీలేఖ, పెరిక. స్వర్ణ లత,షేక్.కమల్, ముకర.దో నే ష్, వెమిరెడ్డి.చిన్న క్రిష్ణ రెడ్డి,గుంటుపల్లి. కుమారి,టీడీపి నాయకులు మొక్క. కృష్ణార్జున్, నారపోగు.ప్రసాద్, ఎండి హఫీజ్, కోమ్మినేని రాము, రావూరి రవిప్రసాద్, తుమ్మలపల్లి రామారావు, పెరిక కిట్టు, మొక్క.సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# ఉపసర్పంచ్ వార్డు నెంబర్ ని సన్మానించిన నాయకులు



**తల్లాడ/డిసెంబర్25(జర్నలిస్ట్ వార్త):** మేజర్ పంచాయతీ పరిధిలోకొమ్మినేని రామయ్య తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో మండలంలో సర్పంచులు వార్డు మెంబర్లకు ఉపసర్పంచులకు ఘనంగా సన్మానించడం జరిగింది. ముందుగా వారిని ఆహ్వానించి శాలువా కప్పి మిఠాయిలు తినిపించి ఘనంగా సత్కరించడం జరిగింది. అదేవిధంగా జరిగిన స్థానిక సర్పంచ్ ఎలక్షన్లో టిడిపి సహకారంతో గెలిచిన అభ్యర్థులకు శుభాశీస్సులు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తెలుగుదేశం సరికొండ శ్రీనివాసరాజు, ధోనేష్, రాము,కె.వి, కూచిపూడి వెంకటేశ్వర్లు, ధూపాటి శ్రీనివాసరాజు, రావూరి రవిప్రసాద్, పొన్న కృష్ణయ్య, మండల పరిధిలో ఉన్న నాయకులు సర్పంచ్ పెరిక నాగేశ్వరావు, ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డిలిసన్మానించిన కొమ్మినేని రామయ్యదంపతులు గ్రామపంచాయతీ ప్రజలకు, మండల క్రిస్టియన్ సోదరీ, సోదరీమణులకు తల్లాడ ఉపసర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి క్రిస్టమస్ నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ క్రిస్టమస్ మీ జీవితాలలో వెలుగులు నింపాలని,కుటుంబ సభ్యులంతా సంతోష వాతావరణంలో జరుపుకోవాలపరలోకము నుండి భూలోకానికి మనుజావతారునిగా ఉద్భవించిన కావున ప్రజలంతా భక్తిశ్రద్ధలతో ఆ లోక రక్షకుని కొనియాడి ప్రభు దీవెనకు పాత్రులు కావాలని అన్నారు.ఈ పర్వదినం ప్రశాంత వాతావరణంలో కుటుంబ సభ్యులంతా మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు ఈ సందర్భంగా తెలియజేశారు.

# ఆంతోటి పాల్ ఇంట్లో క్రిస్మస్ వేడుకలు పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు



**కొత్తగూడెం/డిసెంబర్ 25(జర్నలిస్ట్ వార్త):** కొత్తగూడెం నియోజకవర్గం , చుంచుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంతోటి.పాల్ ఇంట్లో జరిగిన క్రిస్మస్ వేడుకలలో డీసీసీ అధ్యక్షురాలు దేవిప్రసన్నతో కలిసి టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగా సీతా రాములు మాట్లాడుతూ క్రిస్మస్ అనేది యేసు క్రీస్తు జన్మదినాన్ని గుర్తు చేసుకునే పవిత్రమైన పండుగని ఇది ప్రేమ, శాంతి, దయ వంటి విలువలను మనకు తెలియజెస్తుందని అవసరంలో ఉన్నవారికి సహాయం చేయాలి అనే గొప్ప సందేశాన్ని క్రిస్మస్ అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో, సుజాతనగర్ కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగుల.అర్జున్ రావు,గడిపల్లి. కవిత,ఓబీసీ పట్టణ అధ్యక్షులు, జయప్రకాష్, జిల్లా సెక్రటరీ బొబ్బాల వెంకట్ యాదవ్,ప్రసాద్ మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సైదాపూర్ మండలంలో పరువు హత్య

**కరీంనగర్,డిసెంబర్25(జర్నలిస్ట్ వార్త):** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలో పరువు హత్య కలకలం సృష్టించింది. కేసు వివరాలను హుజూరాబాద్ ఏసీపీ మీడియా సమావేశంలో వెల్లడించారు. మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక ఇటీవల చనిపోయింది. కడుపునొప్పి తాళలేక బాలిక ఆత్మహత్య చేసుకుందని ఆమె తల్లిదండ్రులు ఈనెల 14న పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. ఇది పరువు హత్యగా తేల్చారు. బాలిక అదే గ్రామానికి చెందిన ఓ యువకుడిని ప్రేమించడాన్ని ఆమె తల్లిదండ్రులు తట్టుకోలేకపోయారు. బలవంతంగా పురుగుల మందు తాగించి, గొంతునులిమి హతమార్చారు. బాలిక తల్లిదండ్రులను అరెస్టు చేసిన పోలీసులు రిమాండ్‌కు తరలించారు.

-----------

# గ్రేటర్‌లో విలీనాలు...హైకోర్టు నోటీసులు

**హైదరాబాద్,డిసెంబర్25(జర్నలిస్ట్ వార్త):** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్ట సవరణకు సంబంధించిన వివాదంలో తెలంగాణ హైకోర్టు.. రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. పలు మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీన చేయడానికి జారీ చేసిన ఆర్డినెన్స్‌ను సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టి హైకోర్టు.. తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. పిటీషన్‌లో ప్రధానంగా తుక్కుగూడ మున్సిపాలిటీని జీహెచ్ఎంసీలో విలీనం చేయడాన్ని సవాల్ చేస్తూ అభ్యంతరాలు వ్యక్తం చేశారు. పిటీషనర్ అభిప్రాయాలు తీసుకోకుండా మరుసటి చర్యలు తీసుకున్నారన్నది ప్రధాన వాదన. దీనిపై ప్రభుత్వం తరపున కౌంటర్‌ను దాఖలు చేయాలంటూ హైకోర్టు ఆదేశించింది.

# అక్రమ ఇసుక దందా చేస్తే కఠిన చర్యలు

## మంత్రి వివేక్ వెంకటస్వామి హెచ్చరిక

**మంచిర్యాల,డిసెంబర్25(జర్నలిస్ట్ వార్త):**



అక్రమంగా ఇసుక దందా చేస్తే చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి వివేక్ వెంకటస్వామి హెచ్చరించారు. గురువారం ఆయన చెన్నూరు నియోజకవర్గంలో పర్యటించారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని పలు చర్చ్‌లలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. అనంతరం చెన్నూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు మంచి మద్దతు ఇచ్చారని అన్నారు. చెన్నూరు నియోజకవర్గంలో దాదాపు అన్ని స్థానాలను కాంగ్రెస్ బలపరచిన అభ్యర్థులు గెలిచారన్నారు. కొన్ని చోట్ల డబ్బు ఆశ చూపి పదవులు దక్కించుకున్నారని విమర్శించారు. ఇసుక దందా చేసి అక్రమంగా సంపాదించిన డబ్బులతో కొందరు పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందారని.. వాళ్లది అసలు గెలుపే కాదని అన్నారు. కొందరు కాంగ్రెస్ నాయకులు బయటి వాళ్లకు సహకరించారని.. అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామనిహెచ్చరించారు.

# బస్వాపురం సర్పంచ్ ను అభినందించిన.. నాయకులు



**తల్లాడ/డిసెంబర్ 25(జర్నలిస్ట్ వార్త):** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా తల్లాడ మండలం బస్వాపురం గ్రామంలో రాజకీయ పార్టీలకతీతంగా ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థిగా పాశం హైమావతి వెంకటేశ్వరరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఈనెల 22వ తేదీన ప్రమాణస్వీకారం మహోత్సవం అనంతరం గురువారం గ్రామ ప్రజల అందరికీ కృతజ్ఞతగా విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కలకొడిమ సర్పంచ్ తాత సుమతీ బాయి తోపాటు కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఎం నాయకులు తాతా భాస్కర్ రావు, శీలం సత్యనారాయణ రెడ్డి, దిరిశాల దాసురావు, దుగ్గిదేవర వెంకటలాల్, ఐలూరి వెంకట కోటారెడ్డి (బాబు గారు), అన్నెం కోటిరెడ్డి, హాజరై సర్పంచ్ హైమావతి వెంకటేశ్వరరావును శాలువాతో సత్కరించి అభినందించారు. గ్రామ అభివృద్ధికి పాటుపడి గ్రామ ప్రజల మన్నలను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో బస్వాపురం ఉపసర్పంచ్ పేటూరి



నరసింహారావు, వడ్డే రామారావు, దొబ్బల నరసింహారావు, గంటల వెంకటాచారి, నాయుడు అప్పారావు, గోపిశెట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు వితరణ







**తల్లాడ/డిసెంబర్25(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోడూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం డిసి పులబాల వెంకటేశ్వర్లు అమ్మ జ్ఞాపకార్థం నిరుపేద వృద్ధులకు నిత్యవసర సరుకులు బియ్యం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మాట్లాడుతూ వెంకటేశ్వరావు అమ్మగారు జ్ఞాపకార్థం 18 మంది నిరుపేద వృద్ధులకు నిత్యవసర సరుకులు బియ్యం ఇవ్వటం ఆనందంగా ఉంది అందరూ కూడా ఏదో ఒక కార్యక్రమాలు ఫంక్షన్లకు నిరుపేదలకు సహాయపడాలనేదే నా కోరిక అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట క్లబ్ వారు జిఎంటి కోఆర్డినేటర్ లయన్ గుడిపూడి వెంకటేశ్వరరావు, లీడర్షిప్ కమిటీ కోఆర్డినేటర్ రాచర్ల కమలాకర్, రీజన్ జోన్ చైర్మన్ లక్ష్మారెడ్డి, ఐ హాస్పిటల్ ట్రస్ట్ దేవీ రెడ్డి రవీందర్ రెడ్డి హాజర్రై నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకటేశ్వరరావు తల్లి జ్ఞాపకార్థం 18 మంది నిరుపేద వృద్ధులకు నిత్యవసరాలు ఇవ్వడం ఆదర్శంగా తీసుకొని అందరూ ఇదే విధంగా సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రెటరీ ధారా శ్రీనివాసరావు, డిస్టిక్ జాయింట్ కోఆర్డినేటర్ కర్నాటి లక్ష్మారెడ్డి జెడ్ సి బెల్లంకొండ ఆంజనేయులు సెక్రెటరీ నంబూరు కనకదుర్గ ప్రసాద్ మాట్లాడుతూ 2019 నుంచి ప్రతి ప్రతినెల నిత్యవసర సరుకులు ఇస్తూ వచ్చాం ఈ మధ్యలో కొన్ని రోజులు ఇవ్వలేకపోయాం మరల పులబాల వెంకటేశ్వరరావు అమ్మగారి జ్ఞాపకార్థం ఆయన మరల అందరినీ పిలిచి నిరుపేదలకు నిత్యవసర సరుకులు బియ్యం ఇచ్చి క్రిస్టమస్ రోజున వారికి అందించటం సంతోషదాయకం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు దారా విష్ణు మోహన్ రావు , ట్రెజరర్ అనుములు సర్వేశ్వరరావు ,దగ్గుల ప్రభాకర్ రెడ్డి ,దొబ్బల శ్రీనివాసరావు, గుంటుపల్లి వెంకటేశ్వరరావు మొదలగువారు పాల్గొన్నారు.

# క్రీస్తు నామస్మరణతో మారుమోగిన ప్రార్థన మందిరాలు

## లోక రక్షకుడు యేసుప్రభు - పాస్టర్ సుమన్




పాస్టర్ పాస్టర్ అమ్మని సన్మానం చేస్తున్న ఉప సర్పంచ్ దేవేందర్..



వర్ధన్నపేట ఎస్సై రాజును ఘనంగా సన్మానిస్తున్న పాస్టర్ సుమన్ సంఘ పెద్దలు గోపాల్




క్రిస్మస్ శుభాలు తెలుపుతున్న ఎస్ఐ రాజు



క్రిస్మస్ పాటలతో అలరిస్తున్న చిన్నారులు



**వర్ధన్నపేట/డిసెంబర్25(జర్నలిస్ట్ వార్త):** లోక రక్షకుడు ఏసు ప్రభువు అని పాస్టర్ సుమన్ హితవు పలికారు. క్రీస్తు జన్మదిన ని పురస్కరించుకొని గురువారం వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలోని ఎక్లేసియా పెంతకోస్తు మందిరంలో క్రీస్తు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై రాజు హాజరై క్రైస్తవులకు క్రీస్తు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ఉపసర్పంచ్ మేకల దేవేందర్ మాట్లాడుతూ క్రీస్తు చూపిన మార్గంలో నడవాలని క్రైస్తవులందరికీ క్రీస్తు పుట్టిన రోజు శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా సంఘస్తులు పాస్టర్స్ కలిపి ఎస్ఐ రాజు ఉపసర్పంచ్ దేవేందర్ కు శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం క్రీస్తు పుట్టినరోజు కేకును చిన్నపిల్లలతో కలిపి కట్ చేసి స్వీట్ మిఠాయి పంపిణీ చేశారు. సండే స్కూల్ పిల్లలు క్రీస్తు జననం కోసం నాటికలు ఆటపాటలతో ఆదరించారు. పాస్టర్ సుమన్ సందేశమిస్తూ

క్రీస్తును ఆరాధించడమే క్రిస్మస్ అన్నారు. ఆ రోజుల్లో క్రిస్మస్ లో త్యాగం ఉందని ఈరోజు క్రిస్మస్ లో సందడి ఉంటుందన్నారు. ఆరోజు ఇద్దరు యవనస్తులు త్యాగం చేయడం వల్లనే ఈరోజు సందడిగా క్రీస్తు జన్మదిన వేడుకలు జరుపుకుంటున్నామని తెలిపారు. సందడి సంబరాలు లేనిదే త్యాగాల క్రిస్మస్ అని ప్రజలకు వివరించారు. లోకం ఏమనుకున్నా పరవాలేదని త్యాగం, సమర్పణ నిందలు అవమానాలు భరించారని గుర్తు చేశారు. ఈ లోకంలో మహనీయులు జన్మించిన రోజు జయంతిని మరణించిన రోజు వర్ధంతిని ప్రతి సంవత్సరం జరుపుకుంటారు కొన్ని కొన్ని ప్రాంతాలకు కొన్ని కొన్ని వర్గాలకు కొన్ని కొన్ని రాష్ట్రాలకు దేశాలకే పరిమితమై ఉంటాయి. ప్రపంచమంతా అన్ని రాష్ట్రాల్లో అన్ని దేశాల్లో అన్ని గ్రామాల్లో ఒకేరోజు జరుపుకునే రోజు పండగ ఏసుక్రీస్తు పుట్టినరోజు వేడుకలు మాత్రమేనని అన్నారు. దావీదు పట్టణంలో క్రీస్తు జన్మించాడు క్రీస్తు జన్మించిన రోజు రెండు వింత కార్యక్రమాలు జరిగాయి. మునిపెనుడు లేని విధంగా ఈ వింత కార్యక్రమాలు ఉన్నాయి. క్రీస్తు పుట్టిన రోజు నక్షత్రం పుట్టింది పరలోకం నుండి దేవదూతలు దిగివచ్చారు ఈ రెండు వింత కార్యక్రమాలు జరిగాయి. దేవుడు ఈ రెండు వింత కార్యక్రమాలకు అప్పచెప్పిన కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో అవలంబించారు నక్షత్రం ఏసుప్రభు ఏ లోకంలో పుట్టాడని జ్ఞానులకు ప్రజలందరికీ తెలిపింది. నక్షత్రం తూర్పు దిక్కున పుట్టి ఏసు ఎక్కడున్నాడో జ్ఞానులకు దారి చూపింది లోక రక్షకుడు పుట్టాడని దేవదూతలు ఆయన పేరు యేసు ప్రభువు అని గొల్లలకు తెలిపిందన్నారు.

నిజముగా ఏసుక్రీస్తు యొద్దకు నడిపించే వారే నిజమైన స్టార్స్ అన్నారు మనం ఈ లోకంలో జ్యోతులమై ఉన్నామని ప్రభువు నందు వెలుగై ఉన్నామని యేసుక్రీస్తు వద్దకు నడిపించే వారిగా ఉండాలని సూచించారు. రక్షకుడు అనే పదానికి అర్థం రక్షించేవాడు అని లోకంలో రక్షించడానికి రకరకాల సంస్థలు సేవలు చేస్తున్నాయని ప్రమాదాల నుండి ఆపద నుండి రక్షించే ప్రయత్నం చేస్తున్నారని గుర్తు చేశారు లోకంలో కొంతమేరనే రక్షించబడతారని ప్రపంచాన్ని రక్షించగల వ్యక్తి నజరేయుడైన ఏసుక్రీస్తు మాత్రమే అన్నారు. అనేకులు రకరకాల విషయాల్లో సమాధానం లేకుండా ఉన్నారని సమాధానం శాంతి రావాలంటే ఏసుప్రభు వద్దకు రావాలని పిలుపునిచ్చారు. మారుమనసు పొంది పరలోక రాజ్యం కొరకు ఇహ లోకంలో మంచి కార్యక్రమాలు చేయాలని తెలిపారు. సమస్యల్లో కూడుకుపోయిన కుటుంబాలను ఆపదలో ఉన్న మనుషులను ప్రభువు గుర్తిస్తాడని, మంచి ఆలోచనలు మంచి మార్గంలో నడుపుతాయని అన్నారు. ఈ కార్యక్రమంల్లో సంఘ పెద్దలు అబ్రహం, ఏలీయా, పుల్లయ్య, భాస్కర్, కొమురయ్య,గోపాల్, అంబేద్కర్, కుమారస్వామి, కరుణాకర్,దయాకర్, శ్రీనివాస్, సునీల్, స్వరూప, సౌజన్య,సమాధానమామ్మ, శోభ, రజిత, విజయ, కృష్ణ వేణి, రక్షణ, విజయ రాణి, కళ్యాణి,మనిల, అవంతిక, వెంకటమ్మ, మమ్మి, నవ్య జోతి,రజిత, మానస,పూలమ్మ, సండే స్కూల్ చిల్డ్రన్స్ టోనీ, ఫ్రైజీ, ఎఫ్ సిబ్బా, చంటి, అభి లాష్, సుప్రీం,వర్షిత్,దీవెన్, విశాల్, జయ్, మనవి, ఇషు, జోషప్, ప్రశస్తా, గ్రేసి, శ్రేష్ఠ, కన్నయ్య, జోషప్, బింటూ, డేనియెల్, డేవిడ్,నాన్ సి, కన్సీ, జెస్సి, బ్లేస్సి, నిస్సి, తదితరులు పాల్గొన్నారు.




ఉపసర్పంచ్ ని ఘనంగా సన్మానిస్తున్న సంఘ పెద్దలు







వర్ధన్నపే లో పాస్టర్ జీవవృక్షం ఆధ్వర్యంలో మన్నా చర్చిలో క్రిస్మస్ వేడుకలు పాల్గొన్న సుజాత హన్మకొండ లక్ష్మీ, సంఘ స్తులు





కట్రీయాల గ్రామంలో పాస్టర్ శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో యేసు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.